

రైతులకు సరిపడా ఎరువులు సిద్ధం: కలెక్టర్

విజయనగరం కలెక్టరేట్, జూలై 12(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని రైతులకు సరిపడా ఎరువులు సిద్ధంగా ఉన్నాయని కలెక్టర్ అంబేడ్కర్ తెలిపారు. వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ వ్యవసాయ అధికారులు, మార్క్‌ఫెడ్ జిల్లా నాయకులతో శనివారం టెలీకాన్ఫరెన్స్ జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 12,948 హెక్టార్లలో వివిధ పంటల సాగు మొదలైందని, రైతు సేవా కేంద్రాల్లో ఎరువులు అందుబాటులో ఉంచామన్నారు. ఈ నెలలో 6825 మెట్రిక్ టన్నుల యూరియా, 290 మెట్రిక్ టన్నుల డీఏపీ, 2117 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

ఆ గ్రామాల్లో ఫ్లోరైడ్‌కు చెక్






- రూ.63.6 కోట్లతో మెగా వాటర్ ప్రాజెక్టు
- మడ్డువలస జలాశయంలో ఇన్‌ఫిల్టర్ బావులు
- ఇక్కడి నుంచి రక్షిత నీరు సరఫరా
- నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం
- రాజాం నియోజకవర్గంలో 25 గ్రామాల్లో బాధితులు

రాజాం నియోజకవర్గంలోని 25 గ్రామాల ప్రజలను వణికిస్తున్న ఫ్లోరైడ్‌కు త్వరలోనే చెక్ పడనుంది. రూ.63.6 కోట్లతో మెగా వాటర్ ప్రాజెక్టును ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఆయా గ్రామాలకు ప్రత్యేక పైపులైన్ల ద్వారా తాగునీరు సరఫరా చేయనుంది. తొలుత మడ్డువలస జలాశయంలో ఇన్‌ఫిల్టరేషన్ బావులు, శుద్ధి జలాల ప్లాంట్లను ఏర్పాటు చేస్తుంది. అనంతరం ఇక్కడి నుంచి బాధిత గ్రామాల్లోని పథకాల ట్యాంకులకు రక్షిత తాగునీరు సరఫరా చేయనుంది.

రాజాం, జూలై 12(ఆంధ్రజ్యోతి):


రాజాం నియోజకవర్గానికి ఫ్లోరైడ్ ప్రమాదం పొంచి ఉంది. నియోజకవర్గ వ్యాప్తంగా 25 గ్రామాల్లోని భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్ సమస్య ఉంది. ఈ విషయం వైద్యఆరోగ్య శాఖ చేసిన సర్వేలో తేలింది. రాజాం, రేగిడి, వంగర, సంతకవిటి మండలాల్లోని 25 గ్రామాల్లో 88 మంది అనుమానితులను గుర్తించారు. వీరిలో 30 మంది పిల్లలు కూడా ఉన్నారు. ముగ్గురు చిన్నారులతో సహా 9 మందికి డెంటల్ **(మిగతా 8వ పేజీలో..)**






మడ్డువలస రిజర్వాయర్

తప్పులు సరిదిద్దేనా?





అన్నదాత పోర్టల్‌లో తప్పుగా నమోదైన జామి మండల రైతు పేరు

- అన్నదాత సుఖీభవ పథకం అర్హుల జాబితాలో లోపాలు
- ఆధార్ నెంబరు ఒకరిది.. 1బీ మరొకరిది
- తప్పులు తడకలుగా ఆన్‌లైన్ నమోదు
- ఇబ్బంది పడుతున్న రైతులు
- సవరణ కోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణ

గంట్యాడ మండలంలోని లక్కిడాం గ్రామానికి చెందిన రైతు కళిరెడ్డి పరదేశినాయుడుకు సంబంధించిన ఆధార్ నెంబరు ఇదే మండలంలోని చినమానాపురం గ్రామానికి చెందిన పాశల చంద్రమ్మ అనే మహిళా రైతు 1బీకి అనుసంధానం అయిపోయింది. వెబ్‌ల్యాండ్‌లో ఈ విధంగా కనిపిస్తోంది. వాస్తవానికి పరదేశినాయుడుకు చినమానాపురం గ్రామంలో ఎటువంటి భూమి లేదు. దీనిని తొలగించడం కోసం పరదేశినాయుడు అధికారుల చుట్టూ తిరుగుతున్నాడు.

విజయనగరం కలెక్టరేట్, జూలై 12(ఆంధ్రజ్యోతి): జామి మండలం తానవరం గ్రామానికి చెందిన తమటపు లక్ష్మీవెంకట సన్యాసిరావు తన ఆధార్ నెంబరును అన్నదాత పోర్టల్‌లో నమోదు చేసి చూస్తే గ్రామానికి చెందిన పాశల త్రినాథ్ పేరు చూపిస్తోంది. ఎందుకిలా జరిగిందో తెలియదు. జిల్లాలో ఇటువంటి సమస్యలు చాలా ఉన్నాయి. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల ఖాతాకు ప్రభుత్వం త్వరలో నిధులు జమ చేయనుంది. ఇందుకు సంబంధించి రైతుల వివరాలను రైతు సేవ కేంద్రాల్లో పనిచేసే వ్యవసాయ అసిస్టెంట్లు నమోదు చేశారు. ఇప్పటికే సంబంధిత రైతులకు ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేశారు. అయితే వెబ్‌ల్యాండ్‌లో రైతుల వివరాలు అటుఇటుగా మారిపోయి కనిపిస్తున్నాయి. దీంతో వారంతా ఆందోళన చెందుతున్నారు.

జిల్లా వ్యాప్తంగా 2, 46,000 మంది**(మిగతా 8వ పేజీలో..)**

15 నుంచి గ్రామ, వార్డు సభలు

- బంగారు కుటుంబాల తుది జాబితా తయారీయే లక్ష్యం
- కలెక్టర్ అంబేడ్కర్



విజయనగరం కలెక్టరేట్, జూలై 12(ఆంధ్రజ్యోతి): స్వర్ణాంధ్ర-2047 విజన్‌ప్లాన్‌లో భాగంగా ప్రభుత్వం తీసుకొచ్చిన పి-4 విధానం అనుసరించి బంగారు కుటుంబాల తుది జాబితాను తయారు చేసేందుకు ఈ నెల 15 నుంచి గ్రామ, వార్డు సభలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ అంబేడ్కర్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సీఎం సూచన మేరకు జిల్లాలో ఇప్పటికే 67,066 బంగారు కుటుంబాలు గుర్తించినట్లు తెలిపారు. ఎంపిక చేసిన బంగారు కుటుంబాల జాబితాను మరోసారి పరిశీలించి మార్పులు, చేర్పులతో తుది జాబితాను తయారు చేయనున్నట్లు తెలిపారు. సచివాలయ సిబ్బంది ద్వారా గ్రామాలు, వార్డుల్లో ఈనెల 15 నుంచి 25వ తేదీలోగా గ్రామ సభలు నిర్వహించి తుది జాబితాను తయారు చేస్తామని స్పష్టంచేశారు. వచ్చే నెల 15 నాటికి తుది జాబితాలో ఉన్న బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకునేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. మార్గదర్శుల సహాయ సహకారాలతో బంగారు కుటుంబాలను పైకి తీసుకురావడానికి కార్యాచరణ ప్రణాళికలు తయారు చేస్తున్నామని తెలిపారు. బంగారు కుటుంబాలను ఆర్థికంగానే కాకుండా చదువు, వైద్యం, ఇతర మౌలిక సదుపాయాల పరంగానూ అభివృద్ధి చేసేందుకు మార్గదర్శులు తోడ్పాటు అందిస్తారని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆదిలోనే అగచాట్లు

వర్షాలు జోరుగా కురిసిన సమయంలో ఎంతో ఆశతో అన్నదాతలు వరి నాట్లు వేసుకున్నారు. చెరువుల్లో చేరిన నీరు చూసి ఇక ఇబ్బంది ఉండదనుకున్నారు. అంతలోనే వాతావరణం మారిపోయింది. వరుణుడు పూర్తిగా మొహం చాటేశాడు. కనీస స్థాయిలో వాన పడడం లేదు. దీంతో నిన్నటివరకూ పచ్చగా ఉన్న వరిపైరు క్రమేపీ నీరసిస్తోంది. ఎండలు తీవ్రంగా కాయడంతో నాట్లు ఎండిపోతున్నాయి. గజపతినగరం మండలంలోని మరుపల్లి, పిడిశీల, సీతారామపురం, శ్రీరంగరాజపురం తదితర గ్రామాల్లో వరి నాట్లు కళ తప్పాయి.

- గజపతినగరం, జూలై12(ఆంధ్రజ్యోతి):



మరుపల్లిలో ఎండిపోతున్న వరినాట్లు

ప్రవేశాలు పెరగకుంటే.. వసతిగృహాలు మూసేస్తాం

- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాల వీరాంజనేయస్వామి



మాట్లాడుతున్న మంత్రి

పార్వతీపురం, జూలై 12(ఆంధ్రజ్యోతి): సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహాల్లో పిల్లల ప్రవేశాలు పెరగకుంటే మూసేస్తామని మంత్రి బాల వీరాంజనేయ స్వామి అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పర్యటనకు శనివారం వచ్చిన ఆయన కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..'జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖ వసతిగృహాల్లో **(మిగతా 8వ పేజీలో..)**

సచివాలయ ఏఎన్ఎంల్లో గుబులు



- ఒక్కో మండలంలో ఒక్కో విధంగా విధులకు రిలీవ్
- జాయినింగ్ ఆర్డర్‌లు ఆలస్యంగా తీసుకున్న వారిలో భయం
- ఈసారి కూడా బదిలీలు, పదోన్నతుల్లో అన్యాయం చేస్తారేమోనని సందేహం

శృంగవరపుకోట, జూలై 12(ఆంధ్రజ్యోతి):

● గంట్యాడ మండల పరిధిలోని గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీల్లో (ఏఎన్ఎం) కొందరికి ఈనెల 7న రిలీవ్ చేశారు. వేపాడ మండలం పరిధిలోని గ్రామ, వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీ (ఎఎన్ఎం)లకు ఈనెల 9న రిలీవ్ చేశారు. ముందుగా రిలీవ్ అయిన వారంతా మరుసటి రోజు కొత్తస్థానాల్లో చేరేందుకు అవకాశం ఉంది. ఈ ప్రక్రియలో ఒకట్రెండు రోజులు ముందు వెనుక తేడా ఉంటోంది. అయితే వెనుక చేరే ఏఎన్ఎంలు గుబులు చెందుతున్నారు. ఈసారి బదిలీలు, పదోన్నతులకు డేట్ ఆఫ్ జాయినింగ్‌ను ప్రామాణికంగా తీసుకుంటారేమోనని అనుమానిస్తున్నారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులు జూన్ 30న గ్రామ, వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీ (గ్రేడ్-3 ఏఎన్ఎం)లకు బదిలీలు చేపట్టారు. ఈ బదిలీల్లో డేట్ ఆఫ్ అపాయింట్‌మెంటుకు ప్రాధాన్యం ఇచ్చారు. అప్పట్లో విధుల్లో ముందు చేరిన వారంతా ఈ బదిలీల్లో స్థానాలు కోరుకొనేందుకు ముందు అవకాశం వచ్చింది దీంతో వీరు ఆశించిన సచివాలయాలను **(మిగతా 8వ పేజీలో..)**



ముహూర్తం ఖరారు

- 25న విజయనగరం ఏఎంసీ పాలకవర్గం బాధ్యతల స్వీకరణ

7

ప్రభుత్వం మారినా.. మారని పేర్లు

- కార్యాలయ భవనాలపై పాత పేర్లు దర్శనమిస్తున్న వైనం

కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించాలి



- బీసీ సంక్షేమ శాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ సత్యనారాయణ

7



వీఆర్ఎస్ కాలువలకు కొత్త రూపు

8

- చురుగ్గా పూడికతీత పనులు
- పూర్తిస్థాయిలో నీరందుతుందని రైతుల హర్షం

ఎరువుల దుకాణదారుల సమస్యలు పరిష్కరిస్తా

● చీపురుపల్లి ఎమ్మెల్యే కళా



ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేస్తున్న ఎరువుల దుకాణాల నిర్వాహకులు

రాజాం, జూలై 12 (ఆంధ్రజ్యోతి): ఎరువుల దుకాణదారుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు హామీఇచ్చారు. చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం మండలాల ఎరువుల దుకాణదారులు శనివారం రాజాం క్యాంపు కార్యాలయంలో ఆయన్ని కలిసి, వినతిపత్రం అందజేశారు. ఎరువుల అమ్మకంలో పలు ఇబ్బందులు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని కోరారు. ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకు వెళ్లి, న్యాయం చేస్తామని కళా వెంకటరావు హామీ ఇచ్చారు.

ముందస్తు అనుమతి తప్పనిసరి

విజయనగరం క్రైం, జూలై 12 (ఆంధ్రజ్యోతి): విజయనగరం సబ్ డివిజన్ పరిధిలో ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు, రోడ్‌షోలు నిర్వహించాలంటే సంబంధిత వ్యక్తులు ముందస్తుగా పోలీసుశాఖ అనుమతి పొందాలని డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు చట్టం 1861లోని సెక్షన్-30 నెల రోజులపాటు అమలులో ఉంటుందన్నారు. ఈ చట్టం ప్రకారం ఊరేగింపులు, బహిరంగ సభలు, ర్యాలీలు, ధర్నాలు మొదలైన వాటి నిర్వహణకు ముందస్తు అనుమతులు తప్పనిసరన్నారు.

● రాజాం రూరల్, జులై 12 (ఆంధ్రజ్యోతి): ముందస్తు అనుమతి లేని ఊరేగింపులు, ప్రజా సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు నిషేధమని చీపురుపల్లి డిఎస్పీ రాఘవులు స్పష్టం చేశారు. ఆయన శనివారం మాట్లాడుతూ పోలీస్ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రాజాం పీఏసీఎస్ అధ్యక్షుడిగా వంగా

రాజాం రూరల్, జూలై 12 (ఆంధ్రజ్యోతి): టీడీపీ నాయకుడు వంగా గోవిందరావును రాజాం పీఏసీఎస్ అధ్యక్షుడిగా నియమిస్తూ ప్రభుత్వం ఈనెల 11న ఉత్తర్వులు జారీ చేసింది. ఆయనతో పాటు ఇద్దరు సభ్యుల్ని కూడా నియమిస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. గతంలో రెండు సార్లు రాజాం పీఏసీఎస్ అధ్యక్షుడిగా గోవిందరావు పనిచేశారు.

నేడు రక్తదాన శిబిరం

జామి, జూలై 12(ఆంధ్రజ్యోతి): తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి రక్తం అందజేసే నిమిత్తం ఆదివారం కుమారాం గ్రామంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్టు ఆ గ్రామ యువకులు తెలిపారు. వారు శనివారం మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రక్తదాతలు పాల్గొనాలని కోరారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

లక్కవరపుకోట, జూలై 12(ఆంధ్రజ్యోతి): లక్కవరపుకోటలోని తన నివాసంలో ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి శనివారం 15 మంది లబ్ధిదారులకు రూ.11లక్షల 9వేల 363 విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేబీఏ రాంప్రసాద్, కరెడ్ల ఈశ్వరరావు, చొక్కాకుల మల్లునాయుడు, జీఎస్.నాయుడు, కోళ్ల శ్రీను, గొరపల్లి రాము, ఉమేష్ పాల్గొన్నారు.

జనసేన పార్టీ ఇన్‌చార్జి అందుబాటులో ఉంటున్నారు

శృంగవరపుకోట, జూలై 12 (ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఒబ్బిన సత్యనారాయణ కార్యకర్తలందరికీ అందుబాటులో ఉంటున్నారని స్థానిక నాయకులు తాండ్రంగి చంటి, మోపాడ కృష్ణ, దొగ్గ రమణ, పిల్లా రామదుర్గ, మల్లువలస శ్రీను, తూర్పాటి రాము తెలిపారు. శనివారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడారు. అధినేత పవన్‌కల్యాణ్ సూచనలకు అనుగుణంగా మిత్ర ధర్మాన్ని పాటిస్తున్నారని స్పష్టం చేశారు. ఐక్యంగా ఉన్న కార్యకర్తల మధ్య మనస్పర్థలు సృష్టించడం మంచిపద్ధతి కాదని హితవుపలికారు.

చినగుడిపాలలో పశు వైద్య శిబిరం

వేపాడ, జూలై 12 (ఆంధ్రజ్యోతి): చినగుడిపాల గ్రామంలో శనివారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 56 పాడి పశువులకు వైద్య చికిత్సలు నిర్వహించినట్టు వేపాడ పశువైద్య కేంద్ర వైద్యాధికారి గాయత్రీ తెలిపారు. అవసరమైనవాటికి ఉచితంగా మందులు అందజేశామని చెప్పారు.

టీకాలు వేయించడంలో నిర్లక్ష్యం వద్దు

శృంగవరపుకోట రూరల్, జూలై 12 (ఆంధ్రజ్యోతి): పిల్లలకు టీకాలు వేయించడంలో నిర్లక్ష్యం వద్దని బొడ్డవర పీహెచ్‌సీ వైద్యురాలు మానస అన్నారు. శనివారం దారపర్తి గిరిశిఖర గ్రామాల్లో చిన్నారులకు సీహెచ్‌వో వేణుగోపాల్ ఆధ్వర్యంలో టీకాలు వేశారు. కార్యక్రమంలో హెచ్ఎస్ వెంకటరమణ, వైద్య సిబ్బంది వున్నారు.

ప్రభుత్వం మారినా.. మారని పేర్లు

● కార్యాలయ భవనాలపై పాత పేర్లు దర్శనమిస్తున్న వైనం

భోగాపురం, జూలై 12(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం మారి ఏడాది అవుతున్నా కొన్ని కార్యాలయాలపై గత ప్రభుత్వానికి సంబంధించిన పేర్లు దర్శనమివ్వడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. గతంలో ఉండే రైతు భరోసా కేంద్రం.. ప్రస్తుతం రైతు సేవా కేంద్రంగా, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్.. ఆయుస్మాన్ ఆరోగ్య మందిర్‌గా మార్పు చేయాల్సి ఉంది. అయితే భోగాపురం మండలంలో పలు చోట్ల ఆయా కార్యాలయాల పేర్లు ఇప్పటికీ అలాగే దర్శనమిస్తున్నాయి. దీనిపై ఎంపీడీవో కిశోర్‌కుమార్‌ని వివరణ కోరగా ఏ శాఖకు సంబంధించిన వారు ఆయా కార్యాలయాల పేర్లు మార్పు చేసుకోవాలన్నారు. లేనిచో తామే పేర్లు మార్పు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



రావివలసలో రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ పేరుతో ఉన్న భవనాలు

ముహూర్తం ఖరారు

● 25న విజయనగరం ఏఎంసీ పాలకవర్గం బాధ్యతల స్వీకరణ

విజయనగరం రూరల్, జూలై 12 (ఆంధ్రజ్యోతి): ఎట్టకేలకు విజయనగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ కొలువు దీరేందుకు ముహూర్తం ఖరారు అయ్యింది. పది రోజుల కిందట పాలకవర్గానికి గ్రీన్ సిగ్నల్ ఇస్తూ, మార్కెటింగ్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ప్రస్తుతం ఆషాడమాసం కావడంతో పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం విషయంపై కొద్ది రోజుల కిందట ఏఎంసీ చైర్మన్‌గా నియమితులైన కర్రోతు నర్సింగరావు నివాసం లో సమాలోచనలు జరిపారు. ఈనెల 24 వరకూ ఆషాఢ మాసం ఉన్న నేపథ్యంలో 25న శ్రావణమాస తొలి శుక్రవారం బాధ్యతల స్వీకరణ చేస్తే బాగుంటుందని అనుకున్నారు. ఈ మేరకు శనివారం ఉదయం టీడీపీ నేత అశోక్ గజపతిరాజుని ఆయన నివాసంలో, ఎమ్మెల్యే అదితి గజపతిరాజును బంగ్లా ఆవరణలో ఉన్న తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపి నోటుపుస్తకాలు అందజేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం తేదీ విషయమై చర్చించారు. ఈనెల 25వ తేదీ శుక్రవారం వారిద్దరూ అందుబాటులో ఉన్నంటున్న నేపథ్యంలో అదేరోజు ముహూర్తంగా నిర్ణయించారు.

కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..

విజయనగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఈనెల 25న ఉదయం 10 గంటలకు ఏఎంసీ కార్యాలయ ఆవరణలో నిర్వహించనున్నట్టు చైర్మన్ కర్రోతు నర్సింగరావు చెప్పారు. శనివారం ఆయన స్థానిక టీడీపీ కార్యాలయంలో మాట్లాడారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అశోక్ గజపతిరాజు, అదితి గజపతిరాజు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారన్నారు. విజయనగరం నియోజకవర్గంలోని నగరం, మండల పరిధిలోని అన్ని డివిజన్లు, గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



ఎమ్మెల్యే అదితి గజపతిరాజుకు నోట్ పుస్తకాలు అందజేస్తున్న ఏఎంసీ పాలకవర్గ సభ్యులు

కూటమి పాలనలో సుఖ సంతోషాలు

● ఎస్.కోట ఎమ్మెల్యే లలితకుమారి



కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి

కొత్తవలస, జూలై 12 (ఆంధ్రజ్యోతి): కూటమి ఏడాది పాలనలో ప్రతిఒక్కరూ సుఖసంతోషాలతో ఉన్నారని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. శనివారం గనిశెట్టిపాలెం గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కోళ్ల వెంకటరమణ, గొరపల్లి రాము, కనకాల శివ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమమే లక్ష్యం

● రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ బంగార్రాజు



గుడివాడలో కరపత్రాలు అందజేస్తున్న బంగార్రాజు

భోగాపురం, జూలై12(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సాగిందని రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్, టీడీపీ నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు అన్నారు. గుడివాడ గ్రామంలో శనివారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలపై వివరించారు. సర్పంచ్ చిల్ల జమున, నాయకులు దాసరి అప్పలస్వామి, కొండపు ఈశ్వరరావు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

కెరీర్‌పై గైడెన్స్‌పై అవగాహన కల్పించాలి

● బీసీ సంక్షేమ శాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ సత్యనారాయణ



ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడుతున్న సత్యనారాయణ

నెల్లిమర్ల, జూలై 12(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు విద్యతోపాటు కెరీర్ గైడెన్స్‌పై సమగ్రంగా అవగాహన కల్పించాలని బీసీ సంక్షేమశాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సత్యనారాయణ సూచించారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆయన శనివారం నెల్లిమర్లలోని ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాల, ఏపీ బీసీ బాలుర (ఫిషర్‌మెన్) గురుకుల పాఠశాలలను సందర్శించారు. ముందుగా ఆయన బాలుర గురుకుల పాఠశాలలో స్టోర్ గదిని, వంట గదిని పరిశీలించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు. తాను అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు అవగాహన లేని సమాధానం చెప్పారు. దీంతో కెరీర్ గైడెన్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఆయన అన్నారు. సిబ్బంది పలు సమస్యలపై ఆయనకు వినతిపత్రాలను అందించారు. బీసీ సంక్షేమ శాఖ జేడీ చినబాబు, విజయనగరం, అనకాపల్లి జిల్లాల బీసీ సంక్షేమశాఖ అధికారులు జ్యోతిశ్రీ, శ్రీదేవి, జిల్లా బీసీ గురుకుల పాఠశాలల కన్వీనర్ డాక్టర్ కేబీబీ రావు, ఫిషర్మన్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ త్రినాథరావు, ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ పి.శ్రీనివాస్, ఫిషర్మన్ పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

రేగిడి, జూలై 12 (ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు సకాలంలో చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శంకర్రావు, సురేష్‌కుమార్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రేగిడి మండల కేంద్రంలో రాజాం నియోజకవర్గ మండలాల ఫీల్డ్ అసిస్టెంట్ల నూతన కార్యవర్గ ఎంపిక, వారి సమస్యలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐటీయూ నేతలు పాల్గొని, ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలపై చర్చించారు. మూడు నెలల జీత భత్యాలు పెండింగ్, ఉద్యోగ భద్రత లేమి, టార్గెట్ విధానం రద్దు తదితర సమస్యలు పరిష్కారించాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రత్యేక తీర్మానం ఆమోదించారు. ఈ సమావేశంలో యూనియన్ ప్రతినిధులు లక్ష్మణరావు, జగన్నాథనాయుడు, సూజాత, లక్ష్మి, లావణ్య, తమ్మినాయుడు, నరిసింహరావు, గంగరాజు, పోలినాయుడు, ఆదినారాయణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

చట్ట ప్రకారమే.. అనడం బాధాకరం

శృంగవరపుకోట రూరల్ జూలై 12 (ఆంధ్రజ్యోతి): జిందాల్ నిర్వాసితులకు అంతా చట్ట ప్రకారమే జరుగుతుందని అంతకు మించి ఇంకా ఏం చేయలేమని కలెక్టర్ పేర్కొనడం బాధాకరమని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. శనివారం బొడ్డవర గ్రామంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించి, మాట్లాడారు. 2008లో కిల్తంపాలెం నవోదయ విద్యాలయంలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ మినిట్స్ ఒక్కసారి చదవాలని కోరారు. దాని ప్రకారమే వారికి న్యాయం చేయాలన్నారు. జిందాల్ నిర్వాసితుల పట్ల అటూ ప్రజాప్రతినిధులు, ఇటు అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. జిందాల్ కంపెనీ ప్రతినిధులు, కలెక్టర్, ప్రజాప్రతినిధులు నిర్వాసితులతో ఒక్క సమావేశం నిర్వహిస్తే ఈ సమస్య చిటికెలో తేలిపోతుందన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి రైతుల పక్షాన నిలిచి వారికి ఎలా న్యాయం చేశారో జిందాల్ నిర్వాసితులకు అదే చేయాలని కోరుతున్నామన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రితో పాటు మంత్రి లోకేశ్ అపాయింట్‌మెంట్ కోరామని, అంగీకారం వచ్చిన వెంటనే వారిని కలిసి, సమస్య వివరిస్తామన్నారు. అంతా చట్టప్రకారం అంటున్న కలెక్టర్.. 18 ఏళ్ల కిందట జిందాల్ ఇచ్చిన పరిహారం రైతులు వెనక్కి ఇచ్చేస్తే వారి భూములు ఇప్పిస్తారా.. ఆయన కోరారు.



జిందాల్ షేర్‌హోల్డర్స్ ఇచ్చిన పేపర్‌ను చూపిస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు

నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలి

● ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహన్

● ప్లీనరీ సమావేశాలు ప్రారంభం



మాట్లాడుతున్న రామ్మోహన్

విజయనగరం దాసన్నపేట, జూలై 12(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం రద్దు అయ్యే వరకూ పోరాటాన్ని కొనసాగిస్తామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు పి.రామ్మోహన్ స్పష్టం చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాలు నగరంలో శనివారం ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానంతో అనేక మంది విద్యార్థులు విద్యకు దూరమయ్యారన్నారు. పాఠశాలలు మూతపడ్డాయన్నారు. అలాగే జీవో నెం.77ను రద్దు చేయాలని, వసతిగృహ భవనాలు నిర్మించాలని, మెస్ చార్జీలు పెంచాలని కోరారు. లేనిపక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు రాము, వెంకటేష్, శిరీష, రాజు, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

జీతాలు ఇవ్వకపోతే నీరు విడిచిపెట్టేది లేదు

● పంప్‌హౌస్‌ల వద్ద ఆపరేటర్ల ఆందోళన

రేగిడి, జూలై 12 (ఆంధ్రజ్యోతి): రేగిడి, సంతకవిటి మండలాల పంప్‌హౌస్ ఆపరేటర్లు నిరసన బాట పట్టారు. బొడ్డవలస, జావాం పంప్‌హౌస్‌ల వద్ద రెండు మండలాల ఆపరేటర్లు శనివారం వేర్వేరుగా ఆందోళన చేపట్టారు. తమకు ఏడు నెలలుగా జీతాలు చెల్లించకుంటా గొడ్డు చాకిరి చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జీతాలు చెల్లించాలని, లేకపోతే శుక్రవారం నుంచి పంపింగ్ బంద్ చేస్తామని స్పష్టం చేశారు. ఈ నిరసనలో రేగిడి, సంతకవిటి మండలాల ఆపరేటర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.



బొడ్డవలస పంప్‌హౌస్ వద్ద నిరసన చేస్తున్న ఆపరేటర్లు

రహదారి మధ్యలో గొయ్యి

● పొంచి ఉన్న ప్రమాదం

● పట్టించుకోని అధికారులు

భోగాపురం, జూలై12(ఆంధ్రజ్యోతి): మండలంలోని సవరవల్లి నుంచి బసవపాలెం వెళ్లే జంక్షన్ వద్ద జాతీయరహదారి మధ్యలో ప్రమాదకరంగా గొయ్యి ఉంది. శ్రీకాకుళం నుంచి విశాఖ వైపు వెళ్లే సర్వీస్ రహదారిలో పక్కన కాలువ ఏర్పాటు చేసి దానిపై సిమెంట్ పలకలు ఏర్పాటు చేశారు. అలాగే జంక్షన్ పరిధిలో సర్వీస్ రహదారి బసవపాలెం వెళ్లే జంక్షన్ పూర్తిగా బీటీ రహదారిగా అభివృద్ధి చేశారు. అయితే కాలువపై ఉన్న సిమెంటు పలక పగిలి కూలిపోవడంతో అక్కడ ప్రమాకరంగా గొయ్యి ఏర్పడింది. ఈ రహదారి నుంచి బసవపాలెం, కవులవాడ, జమ్మయ్యపేట, ప్రైవేటు రిసార్ట్సుకు నిరంతరం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా ఆ గొయ్యి కారణంగా వాహన చోదకులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. ఇప్పటికైనా జాతీయరహదారి అధికారులు స్పందించి గొయ్యిపై కూలిన సిమెంటు పలకలు తొలగించి కొత్త పలకలు ఏర్పాటు చెయ్యాలని వాహన చోదకులు కోరుతున్నారు.



రహదారి మధ్యలో ప్రమాదకరంగా ఉన్న గొయ్యి

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

● మరో నలుగురికి గాయాలు



సుధీర్(ఫైల్)

శృంగవరపుకోట రూరల్, జూలై 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కిల్తంపాలెం పంచాయతీ నవోదయ విద్యాలయం సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతిచెందగా, మరో నలుగురు గాయపడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి. లచ్చందొరపాలెం గ్రామానికి చెందిన కండేపల్లి సుధీర్(18) తన స్నేహితులతో బొడ్డవర పంచాయతీ అంబదాసుపాలెం గ్రామానికి చెందిన నిఖిల్ ఆటోలో ముషిడిపల్లి బయలుదేరారు. వీరు ప్రయాణిస్తున్న ఆటో నవోదయ విద్యాలయం దాటగానే ఎదురుగా వస్తున్న వ్యాను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సుధీర్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఆటో నడుపుతు న్న నిఖిల్‌తో పాటు గణేష్, జగదీష్‌లు గాయపడ్డారు. వీరిని వెంటనే ఎస్.కోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో గణేష్ పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు విశాఖ కేజీహెచ్‌కు రిఫర్ చేశారు. సుధీర్ తల్లిదండ్రులు దేముడు, చంద్రకళ దినసరి కూలిపని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి సుధీర్‌తో పాటు ఇద్దరి కూతుర్లు ఉన్నారు. సుధీర్ ఇటీవల ఇంటర్ ఉత్తీర్ణత సాధించడంతో ఎస్.కోట ఐటీఐలో చేరాడు. ఈ ప్రమాదంలో వ్యాను డ్రైవర్ అంజికి కూడా తీవ్ర గాయాలయ్యాయి. తెలంగాణా రాష్ట్రం వరంగల్‌కు చెందిన ఈయన ఎలక్ట్రికల్ టవర్లు బాగు చేసేందుకు ఇక్కడకు రాగా, ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈయన్ని విజయనగరం ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

రైలు ఢీకొని ఒకరు..



అప్పాలు(ఫైల్)

గజపతినగరం, జూలై 12(ఆంధ్రజ్యోతి): రైలు ఢీకుని ఒకరు మృతిచెందిన ఘటన గజపతినగరం, మరుపల్లి గ్రామాల మధ్య శనివారం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి బొబ్బిలి రైల్వే హెచ్‌సీ బి.ఈశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని భూదేవిపేట గ్రామానికి చెందిన గందవరపు అప్పాలు(60) అనారోగ్య కారణంగా మరుపల్లి పీహెచ్‌సీకి వెళ్లేందుకు రైలు పట్టాలు దాటుతుండగా విజయనగరం నుంచి బొబ్బిలి వైపు వెళ్తున్న గూడ్స్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అప్పాలు అక్కడికక్కడే మృతి చెందాడు. అందిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహన్ని జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. మృతుడికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. భార్య ఇటీవలే మృతిచెందింది. మృతుడు ఆ గ్రామ ఇలవేల్పు అయిన మరిడమ్మతల్లి ఉత్సవాల్లో పూజారిగా ఉండేవాడు.

పీడీఎస్ బియ్యం పట్టివేత



పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు

పూసపాటిరేగ, జూలై 12(ఆంధ్రజ్యోతి): తిప్పలవలస గ్రామంలో రాయితి ఎర్రయ్య ఇంట్లో అక్రమంగా నిల్వచేసిన 40.21 క్వింటాళ్ల బియ్యాన్ని పౌర సరఫరాల శాఖ అధికారులు శుక్రవారం పట్టుకున్నారు. పీడీఎస్ బియ్యాన్ని ఇక్కడ అక్రమంగా నిల్వ చేస్తున్నారంటూ అందిన సమాచారం మేరకు భోగాపురం సీఎస్ డీటీ మురళి తోపాటు రాజాం, గజపతినగరం, గంట్యాలకు చెందిన సీఎస్ డీటీలు, స్థానిక వీఆర్వో టి.ఈశ్వరరావులు దాడులు నిర్వహించి, వీటిని పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. బియ్యాన్ని అక్రమంగా నిల్వచేసిన వారిపై 6ఏ కేసు నమోదుచేసి, బియ్యాన్ని భోగాపురం ఎంఎల్‌సీపాయింట్‌కు అప్పగించినట్టు సీఎస్‌డీటీ మురళి తెలిపారు.

గంజాయి స్వాధీనం.. ముగ్గురి అరెస్టు



పోలీసుల అదుపులో నిందితులు

గుర్ల, జూలై 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎస్ఎస్ఆర్ పేట సమీపంలో ముగ్గురు వ్యక్తులు గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నామని ఎస్ఐ పి.నారాయణరావు శనివారం తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు తన సిబ్బందితో తారకరామ ప్రాజెక్టు కాలువ గట్టు, మణిపురిపేట గ్రామం వద్ద తనిఖీలు నిర్వహించామని చెప్పారు. ఈ తనిఖీల్లో ముగ్గురు వ్యక్తులు పట్టుబడగా, వారి నుంచి కేజీ గంజాయి, ఒక రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ బైక్, ఒక మొబైల్ ఫోను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని తెలిపారు.

నెంబర్‌ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తాం



సీజ్ చేసిన వాహనాలను చూపిస్తున్న సీఐ

రాజాం రూరల్, జులై 12 (ఆంధ్రజ్యోతి): నెంబర్‌ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తామని రాజాం టౌన్ సీఐ కె.అశోక్‌కుమార్ హెచ్చరించారు. ఆయన శనివారం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. రవాణా శాఖ నిబంధనల మేరకు ప్రతి వాహనానికి కచ్చితంగా నిర్ణీత నమూనాలో నెంబర్ ప్లేట్ తప్పనిసరని ఆయన స్పష్టం చేశారు. గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న డ్రైవ్‌లో నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్‌చేసి స్టేషన్‌కు తరలించామని చెప్పారు. ఆయా వాహనాలకు సంబంధించిన పత్రాలు చూపించి, నెంబర్ ప్లేట్‌తో వస్తే వాహనాలను తిరిగి యజమానులకు అప్పగిస్తామన్నారు. వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలను తమ వెంట తప్పనిసరిగా ఉంచుకోవాలని సూచించారు. హెల్మెట్ ధరించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

గెస్ట్ లెక్చరర్ల పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

సంతకవిటి, జూలై 12(ఆంధ్రజ్యోతి): సంతకవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ సబ్జెక్టుకు సంబంధించి గెస్ట్ లెక్చరర్ పోస్టు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఆ కళాశాల ప్రిన్సిపాల్ జి.భవాని తెలిపారు. ఆమె శనివారం మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు కళాశాలకు దరఖాస్తు అందజేయాలని చెప్పారు. అభ్యర్థులు ఈనెల 16వ తేదీన ఉదయం 11 గంటలకు విజయనగరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు. ● గంట్యాడ: గంట్యాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జువాలజీ లెక్చరర్ పోస్టుకు గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 15 లోగా దరఖాస్తులు అందజేయాలన్నారు.

గంజాయి నిరోధానికి చర్యలు: డీఎస్పీ



గ్రీన్‌ఫీల్డ్ హైవేపై తనిఖీలు నిర్వహిస్తున్న భవ్యారెడ్డి

రామభద్రపురం, జూలై 12(ఆంధ్రజ్యోతి): గంజాయి అక్రమ రవాణా నిరోధానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని బొబ్బిలి డీఎస్పీ భవ్యారెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం మండలంలోని ఎనుబరువు సమీపంలో ఉన్న గ్రీన్‌ఫీల్డ్ హైవేపై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒడిశా నుంచి ఎక్కువగా గంజాయి అక్రమరవాణా జరుగుతున్న దృష్ట్యా గ్రీన్‌ఫీల్డ్ హైవే వద్ద చెక్‌పోస్టు ఏర్పాటుచేసి ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటికే కొట్టక్కి చెక్‌పోస్టు వద్ద 24 గంటలు తనిఖీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రధానంగా మాదకద్రవ్యాల నిరోధానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, ఇందులో భాగంగా గంజాయి నిల్వ ఉంచినా, రవాణా చేసినా వారిపై కఠిన మైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి రూరల్ సీఐ కె.నారాయణరావు, ఎస్ఐ వెలమల ప్రసాద్ పాల్గొన్నారు.

నీటితొట్టెల పరిశీలన

బొబ్బిలి రూరల్, జూలై 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శివడవలసలో ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మాణాలు చేపట్టిన నీటి తొట్టెలు, వ్యవసాయ చెరువులు, గోకులాలను క్షేత్రస్థాయిలో ఎంపీడీవో పి.రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం పరిశీలించారు. బొబ్బిలి డివిజన్‌లో జాతీయ స్థాయి మానిటర్ (ఎన్ఎల్ఎమ్) బృందం సోమవారం పర్యటన పురస్కరించుకొని ముందస్తుగా పరిశీలించి రైతులతో మాట్లాడారు. నీటి తొట్టెలు నిర్మాణం జరిగిన ప్రదేశాలకు వెళ్లి, అక్కడ రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. వేసవిలో మూగ జీవుల దాహార్తిని తీర్చేందుకు నీటితొట్టెలు,పొలాలు, తోటల్లో నిర్మించిన వ్యవసాయ చెరువుల కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్య క్రమంలో ఏపీవో లక్ష్మీపతిరాజు, ఎంసీవో సుధాకర్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

పంటల బీమా ప్రీమియం చెల్లించాలి

బొబ్బిలి రూరల్, జూలై 12 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్‌లో రైతులు తమ పంటలకు తప్పనిసరిగా బీమా చేసుకోవాలని బొబ్బిలి ఏడీఏ ఎం .శ్యామ్‌సుందర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఏడాది పంటలకు బీమా చెల్లించేందుకు రాష్ట్ర వ్యవసాయశాఖ సమన్వయ కమిటీ తేదీలు ప్రకటించినట్లు పేర్కొన్నారు. మొక్కజొన్నకు ఈనెల 31 నుంచి ఆగస్టు 15 వరకూ ప్రీమియం చెల్లించేందుకు అవకాశం ఉందని తెలిపారు. బీమా ప్రీమియాన్ని మీ-సేవా సెంటర్లు, రైతు సేవా కేంద్రాల్లో వరి పంట నిమిత్తం ఆగస్టు 15లోగా, మొక్కజొన్న, నువ్వుల పంటకోసం ఈనెల 31 లోగా కట్టుకోవాలని సూచించారు.

లక్ష్మీపురం అభివృద్ధికి నిధులు మంజూరుచేయాలి

బాడంగి, జూలై 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని లక్ష్మీపురం పంచాయతీ అభివృద్ధికి నిధులు మంజూరుచేయాలని ఎంపీటీసీ, టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పాలవలస గౌరు కోరారు. శనివారం లక్ష్మీపురంలో విలేకరులతో మాట్లాడుతూ ఏడాదిలో సుమారు 10 బృందాలు రాష్ట్ర, కేంద్రస్థాయిలో లక్ష్మీపురం పంచాయతీని సందర్శించినా, ఎటువంటి అభివృద్ధి జరగడం లేదన్నారు. పర్యటనకు బృందాలు వచ్చి ఊరంతా తిరిగి వెళ్లిపోవడం తప్ప నిధుల మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవడంలేదని పేర్కొన్నారు. బృందాలు వచ్చిన ప్రతిసారీ పంచాయతీలో నిధులు లేకపోయినా సర్పంచ్, ఎంపీటీలు సొంత నిధులు ఖర్చు చేస్తున్నారన్నారు. జిల్లాకు ఏ బృందం వచ్చినా మొదటిగా లక్ష్మీపురం పంచాయతీనే ఎందుకు ఎన్నుకుంటున్నారో తెలియజేయాలని కోరారు. ఈ విషయాన్ని బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన, పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు.


20న పీఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల అసోసియేషన్ ఎన్నిక



ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తున్న యూనియన్ నాయకులు

బొబ్బిలి, జూలై 12 (ఆంధ్రజ్యోతి):బొబ్బిలి ఎన్‌జీఓ హోమ్‌లో ఈనెల 20న పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల అసోసియేషన్ బొబ్బిలి తాలూకా యూనిట్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జొన్నాడ విక్టర్, చుక్క శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు సంబంధించిన షెడ్యూల్‌ను శనివారం విడుదల చేశారు. ఎన్నికల్లో పోటీ చేయాలన్న ఆసక్తి ఉన్న వారు అదేరోజు ఉదయం తొమ్మిది గంటలకు నామినేషన్లను దాఖలు చేయవచ్చని తెలిపారు. 11 నుంచి 12.30 గంటల వరకు ఎన్నిక ప్రక్రియ జరుగుతుందని, ఎన్నికల అధికారిగా బీఎం రవికుమార్, పరిశీలకుడిగా ఎం.శ్రీరాములు వ్యవ హరిస్తారని చెప్పారు. ఈఎన్నికల్లో పూర్వపు తాలూకా పరిధికి చెందిన బొబ్బిలి, మన్యం జిల్లా బలిజిపేట, సీతానగరం మండలాలకు చెందిన మినిస్టీరియల్ ఉద్యోగులు పాల్గొంటారని తెలిపారు.

తాలుకా ఎన్జీవో సంఘం అధ్యక్షుడిగా ప్రవీణ్‌కుమార్



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన పాలకవర్గ సభ్యులు

చీపురుపల్లి, జులై 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన తాలూకా ఎన్జీవో సంఘం ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా టి.ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షురాలిగా ఎస్‌ఈ బేగం, కార్యదర్శిగా ఆర్.వాసుదేవరావు, సంయుక్త కార్యదర్శిగా పి.సంతోష్‌కుమార్, కోశాధికారిగా వీవీ సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు జిల్లా కౌన్సిలర్లుగా ఎస్.తాత, ఎం.అశ్విని, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎల్.సూర్యనారాయణ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా ఆల్తి రమణమూర్తి, ఎన్నికల పరిశీలకుడిగా వి.రాంబాబు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సీహెచ్ మురళి, పీఎం రవికుమార్, బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మినిస్టీరియల్ సంఘం అధ్యక్షుడిగా ప్రసాద్

నెల్లిమర్ల, జూలై 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం నెల్లిమర్ల తాలూకా యూనిట్ అధ్యక్షుడిగా గుర్ల మండల పరిషత్ కార్యాలయ ఏవో ఏటీవీ ప్రసాద్, కార్యదర్శిగా నెల్లిమర్ల మండల పరిషత్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ సర్వేశ్వరరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఈ ఎన్నిక జరిగింది. సంఘం ఉపాధ్యక్షుడిగా జి.రామ్‌గోపాల్ (కల్వచర్ల), సంయుక్త కార్యదర్శిగా బి.కీర్తన (అలుగోలు), ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బి.రోహిణి(మొయిద), కోశాధికారిగా పి.శంకరరావు(నెల్లిమర్ల)లు ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిలర్లుగా డీవీఆర్ ప్రభాకర్(నెల్లిమర్ల), పి.శ్రీనివాసరావు (బొప్పడాం)లు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా సంఘం జిల్లా నాయకుడు పీఎం రవికుమార్ వ్యవహరించారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

గుర్ల, జూలై 12(ఆంధ్రజ్యోతి): ప్రతిఒక్కరూ గ్రామాల్లో మొక్కలు నాటాలని ధాన్ ఫౌండేషన్ రీజనల్ అధికారి ఆలీ కోరారు. శనివారంపోలయవలస గ్రామంలోని పిన్నచెరువు గట్టుపై ధాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో ఫౌండేషన్ రీజనల్ సిబ్బందితో పాటు గుర్ల మండల ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



పెంట సమీపంలో పారాది కాలువలో పూడిక తొలగిస్తున్న దృశ్యం

వీఆర్ఎస్ కాలువలకు కొత్త రూపు

- కాలువల్లో పూడిక తొలగింపు
- పూర్తిస్థాయిలో నీరందుతుందని రైతుల హర్షం

బొబ్బిలి రూరల్, జూలై 12 (ఆంధ్రజ్యోతి): వెంగళరాయసాగర్ ప్రాజెక్టు అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో కాలువల్లో పూడికతీత, తుప్పల తొలగింపు పనులు శరవేగంగా సాగుతున్నాయి. దీంతో కాలువలు కొత్త రూపం సంతరించుకుంటున్నాయి. వైసీపీ హయాంలో సాగునీటి కాలువలను పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన విషయం విదితమే. కనీసం పూడిక తీయడానికి కూడా ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు. కాలువల్లో ఐదేళ్లలో పేరుకుపోయిన పూడికలు తీయడంతో పాటు వారం రోజులుగా కాలువకు ఇరువైపులా పేరుకుపోయిన తుప్పలు, డొంకలను తొలగిస్తున్నారు. నారసింహుని పేట, గోపాలరాయుడిపేట, వెంకటరాయుడి పేట, పెంట, కొత్తపెంట, రాజుపేట, రంగ రాయపురం, దిబ్బగుడ్డివలస, తదితర గ్రామాలకు చెందిన రైతులు ఈ ఏడాది ఖరీఫ్, రబీలో పూర్తిస్థాయిలో నీరందుతుందని హర్షంవ్యక్తంచేస్తున్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా పూర్తి స్థాయిలో సాగు నీరందించేందుకు కృషి చేస్తున్నామని వీఆర్ఎస్ చైర్మన్ నాగిరెడ్డి రామారావు తెలిపారు. ఈమేరకు మక్కువ మండలంలోని చప్పబుచ్చంపేట నుంచి దిబ్బగుడ్డివలస వరకు వీఆర్ఎస్ ప్రధాన కాలువ పనులు చేపడు తున్నామని చెప్పారు.బొబ్బిలి, సీతానగరం మండలాల పరిధిలోని 10 వేల ఎకరాలకు సాగునీరందించే వీఆర్ఎస్ ప్రధాన కాలువల పనులకు సుమారు 12 లక్షల మేర నిధులు మంజూరుకావడంతో పనులు చేపడుతున్నామని తెలిపారు. కాగా నీరు విడుదల చేసేలోగా వెంగళరాయసాగర్ కాలువల పనులు పూర్తి చేసి చివరి గ్రామంలోని ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకున్నామని ఏఈ ఎస్ సుధీర్ తెలిపారు.

ఆ గ్రామాల్లో ఫ్లోరైడ్‌కు చెక్

(ఐదో పేజీ తరువాయి)

ఫ్లోరోసిస్ ఉన్నట్టు గుర్తించారు. సాధారణంగా నీరు, ఆహారం ద్వారా ఫ్లోరైడ్ శరీరంలో చేరుతంది. ఇది మోతాదుకు మించి చేరితే అనారోగ్యానికి గురవుతారు. దీనినే ఫ్లోరోసిస్ అని కూడా అంటారు. ఫ్లోరైడ్ ప్రభావంతో దంతాలపై ఉండే పొర దెబ్బతింటుంది. ఫ్లోరైడ్ నీరు తాగితే కిడ్నీలు దెబ్బతింటాయి. కాగా రాజాం నియోజకవర్గంలోని ఆయా గ్రామాలపై వైద్యఆరోగ్యశాఖ ఇచ్చిన నివేదికతో ప్రభుత్వం స్పందించింది. ఆ గ్రామాల్లో ఫ్లోరైడ్‌ను కట్టడి చేయాలని ఆదేశించింది. రక్షిత జలాలు అందించేందుకు రూ.63 కోట్లతో మెగా వాటర్ ప్రాజెక్టును మంజూరు చేసింది. త్వరలోనే పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలోని 25 గ్రామాల్లో ఫ్లోరైడ్ ప్రభావం అధికంగా ఉందని వైద్య ఆరోగ్య శాఖ గుర్తించింది. రాజాం మండలానికి సంబంధించి అమరాం, దోసరి, మారేడుబాక, అంతకాపల్లి, పొగిరి ఉన్నాయి. సంతకవిటి మండలంలో గోవిందపురం, మండాకురిటి, బిల్లాని, జీఎస్‌పురం, గోళ్లవలస, మాధవరాయపురం..రేగిడి మండలంలో అంబకండి, కొర్లవలస, లింగాలవలస, మునకలవలస, పారంపేట, పెద్ద శిరాం, వెంకంపేట, ఒప్పంగి, వన్నలి గ్రామాలున్నాయి. వంగర మండలానికి సంబంధించి కోణంగిపాడు, కొట్టిశ, లక్ష్మింపేట కాలనీ, మరువాడ, శ్రీహరిపురంలు ఫ్లోరైడ్ బాధిత గ్రామాలుగా ఉన్నాయి. ఈ ప్రాంతంలో క్రమేపీ ఫ్లోరైడ్ విస్తరించే ప్రమాదం ఉంది. ఇప్పటికే వైద్య ఆరోగ్య శాఖ ఈ గ్రామాలపై దృష్టిపెట్టింది. ఫ్లోరైడ్ నియంత్రణకు సంబంధించి మందులు ఉచితంగా పంపిణీ చేస్తోంది.

మెగా వాటర్ స్కీం..

కూటమి ప్రభుత్వం తాజాగా రాజాం నియోజకవర్గంపై దృష్టిపెట్టింది. ఫ్లోరైడ్ బాధిత గ్రామాలు పెరుగుతున్నట్టు నివేదిక అందడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. మడ్డువలస జలాశయంలో ఇన్‌ఫిల్టరేషన్ బావులు, శుద్ధి జలాల ప్లాంట్లను ఏర్పాటుచేసి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బాధిత గ్రామాల్లోని నీటి పథకాలకు తాగునీరు అందించనుంది. అందులో భాగంగానే ఇటీవల రూ.63.6 కోట్ల విడుదలకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

వైద్య ఆరోగ్య శాఖ ప్రతిపాదనలు, స్థానిక ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ చొరవతో ప్రభుత్వం స్పందించింది. త్వరలో ఈ మెగా పథకానికి సంబంధించి టెండర్లు ఖరారు కానున్నాయి. అవి ఖరారైన తరువాత పనులు ప్రారంభమవుతాయి. శరవేగంగా పనులు పూర్తిచేసి శుద్ధ జలాలు అందుబాటులోకి తెచ్చేందుకు వడివడిగా అడుగులు పడుతున్నాయి.

ప్రత్యేకంగా దృష్టిపెట్టాం..

రాజాం నియోజకవర్గంలో 25 గ్రామాలను ఫ్లోరైడ్ బాధిత గ్రామాలుగా గుర్తించాం. అక్కడ ఫ్లోరైడ్‌ను నియంత్రించేందుకు మందుల పంపిణీ జరుగుతోంది. ఇదే విషయాన్ని ప్రభుత్వానికి సైతం నివేదించాం. సాధారణంగా నీరు, ఆహారంతోనే మనిషిలో ఫ్లోరైడ్ ప్రవేశిస్తుంది. అందుకే పౌష్టికాహారంతో పాటు శుద్ధ జలాలు తీసుకోవాలని బాధిత గ్రామల ప్రజలకు అవగాహన కల్పించాం.

-జీవనరాణి, డీఎంహెచ్‌వో, విజయనగరం

ప్రభుత్వానికి కృతజ్ఞతలు..

ప్రభుత్వం రాజాం నియోజకవర్గంపై దృష్టిపెట్టింది. ఫ్లోరైడ్ బాధిత గ్రామాల ప్రజలకు శుద్ధ జలాలు అందించేందుకు నిర్ణయిస్తూ రూ.63.6 కోట్లు మంజూరు చేసింది. వీలైనంత త్వరగా పనులు పట్టాలెక్కించేందుకు ప్రభుత్వపరంగా ప్రయత్నిస్తున్నాం. టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి పనులు ప్రారంభించేలా చూస్తాం.

-కోండ్రు మురళీమోహన్, ఎమ్మెల్యే, రాజాం

17 నుంచి ఇంటింటా ప్రచారం

బొబ్బిలి,జూలై 12 (ఆంధ్రజ్యోతి): బొబ్బిలిలో ఈనెల 17 నుంచి కూటమి ప్రభుత్వ వైఫల్యాలనుఎండగడుతూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తామని వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకటచినఅప్పలనాయుడు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఇందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. కాగా ఇటీవల జరిగిన మున్సిపల్ అవిశ్వాస తీర్మానాల సమయాల్లో పార్టీ ఆదేశాలనుధిక్కరించి వ్యవహరించిన కౌన్సిలర్లపై పార్టీపరంగా వేటువేస్తున్నట్లు తెలిపారు. వారి స్థానంలో పార్టీ కార్యకలాపాలను పగడ్బందీగా నిర్వహించేందుకు కొత్త ఇన్‌చార్జిలను ప్రకటిస్తామని చెప్పారు.

ఏడుగురిపై కేసు నమోదు

విజయనగరం క్రైం, జూలై 12 (ఆంధ్రజ్యోతి): జామి పోలీసుస్టేషన్ పరిధిలో భీమసింగి, పెదమానాపురం పోలీసు స్టేషన్ పరిధిలోని మానాపురం సంత చివరి ప్రాంతాల్లో శనివారం ఓపెన్ డ్రింకింగ్ చేస్తున్న ఏడుగురిని డ్రోన్ సాయంతో గుర్తించి, కేసులు నమోదు చేశామని ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న వారిపై ఆకస్మిక దాడులు నిర్వహించేందుకు గత కొన్ని నెలలుగాడ్రోన్లను వినియోగిస్తున్నామని పేర్కొన్నారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన వైఖరి తప్పవని హెచ్చరించారు. శివారు ప్రాంతాల్లో నిఘాను పెంచాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.

జామి, జూలై 12 (ఆంధ్రజ్యోతి): భీమసింగి సమీపంలో ఓ లేఅవుట్‌లో బహిరంగంగా మద్యం తాగుతున్న నలుగురిపై స్థానిక పోలీసులు శనివారం కేసు నమోదుచేశారు. డ్రోన్ సహాయంతో గుర్తించి, అరెస్ట్ చేసినట్టు పోలీసులు తెలిపారు.

లైన్‌మన్‌పై ఫిర్యాదు

రేగిడి, జూలై 12 (ఆంధ్రజ్యోతి): తమ గ్రామ లైన్‌మన్ సక్రమంగా విధులు నిర్వహించటం లేదని పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశామని చిన్నశిర్లాం సర్పంచ్ టెంకాల ఉమాపాపినాయుడు శనివారం తెలిపారు. గ్రామంలో లోఓల్టేజీ సమస్య వేధిస్తోందని పేర్కొన్నారు.

ప్రవేశాలు పెరగకుంటే వసతిగృహాలు మూసేస్తాం

(ఐదో పేజీ తరువాయి)

800 మంది పిల్లలు చేరాల్సి ఉంది. ఇప్పటివరకు 534 మాత్రమే చేరారు. క్షేత్రస్థాయి సిబ్బంది, అధికారుల నిర్లక్ష్యం వల్ల వసతిగృహాలు మూతపడ కూడదు. పాఠశాలలకు, అవసరమైతే గ్రామాలకు వెళ్లి పిల్లలను హాస్టళ్లలో జాయిన్ చేయించాలి' అని ఆదేశించారు. పదో తరగతి, ఇంటర్ ఫలితాల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అవసరమైతే ట్యూటర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. త్వరలోనే విద్యార్థులకు కాస్మెటిక్ కిట్స్ అందిస్తామని తెలిపారు. వసతి గృహాల్లో విషసర్పాలు ప్రవేశించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఇందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. ఎక్కడైనా విషసర్పాల వల్ల విద్యార్థుల ప్రాణాలకు ముప్పు వాటిల్లితే ఆ వార్డెన్లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలోని గురుకులాలు, వసతిగృహాల్లో విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై రాజీపడొద్దన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర, జేసీ శోభిక, సబ్ కలెక్టర్ శ్రీవాత్సవ, డీఆర్వో కె.హేమలత, ఉమ్మడి జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారులు అప్పన్న, అన్నపూర్ణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎం.వెంకటేశ్వరరావు, డ్వామా పీడీ కె.రామచంద్రరావు, వసతిగృహ సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

తప్పులు సరిదిద్దేనా?

(ఐదో పేజీ తరువాయి)

రైతులు ఉన్నారు. వీరిలో 2,20,000 మంది వరకూ అన్నదాత సుఖీభవ పోర్టల్ నమోదు అయినట్లు అధికారిక లెక్కలు చెబుగున్నాయి. అయితే వ్యవసాయ శాఖ రూపొందించిన పోర్టల్‌లో పథకానికి అర్హులు, అనర్హుల వివరాలను ఆధార్ నెంబరు ద్వారా చెక్ చేసుకోవచ్చు. ఇక్కడే సమస్యలు బయటపడుతున్నాయి. రైతులు తమ ఆధార్ నెంబరు ద్వారా చెక్ చేసుకున్న సమయంలో కొందరి వివరాలు తప్పులుగా కన్పిస్తున్నాయి. ఆధార్ ఒకరి పేరు ఉంటే, 1బీ మరొకపేరు కన్పిస్తోంది. ఈ సమస్యను పరిష్కరించుకునేందుకు ఆయా రైతులు గ్రామ సచివాలయాలు, మండల రెవెన్యూ, వ్యవసాయ కార్యాలయాల చుట్టూ తిరుతున్నారు. ఈ తప్పు సచివాలయ సిబ్బంది చేశారా? రెవెన్యూ అధికారులు చేశారా? అనేదానిపై వారికి స్పష్టత లేదు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే ఈనెల 13వ తేదీలోగా గ్రీవెన్స్ మాడ్యూల్‌లో అవకాశం కల్పించారు. అయితే ఆధార్ నెంబరు మార్పులకు మాత్రం అవకాశం లేదు. ఈ సమస్యలు పరిష్కారం కావడానికి కొంత సమయం పట్టేటట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం సచివాలయం సిబ్బందికి బదిలీలు జరిగాయి. చాలా మంది స్థానాలు మారారు. స్థానిక సమస్యలను వారు అవగాహన చేసుకోవడానికి సమయం పట్టొచ్చుననేది కొందరు రైతుల ఆవేదన. ఇదే విషయమై జిల్లా వ్యవసాయ శాఖ జేడీ తారకరామారావు వద్ద ప్రస్తావించగా ఆధార్‌కు సంబంధించిన సమస్యల పరిష్కారానికి సమయం పడుతుందని, రెండో విడతలో వారికి నిధులు విడుదలవుతాయని వెల్లడించారు.

సచివాలయ ఏఎన్ఎంల్లో గుబులు

(ఐదో పేజీ తరువాయి)

పొందగలిగారు. మిగిలిన వారంతా ఎక్కడ ఖాళీ ఉంటే అక్కడ కోరుకోవాల్సి వచ్చింది. తిరిగి మూడేళ్లకో, ఐదేళ్లకో జరిగే బదిలీల్లోను ఇదే పద్ధతిని అనుసరిస్తే ఇప్పుడు వెనక చేరిన వారికి మళ్లీ అన్యాయం జరుగుతుందేమోనని సందేహ పడుతున్నారు. గ్రామ వార్డు సచివాలయ గ్రేడ్-3 ఏఎన్ఎంలకు వైద్య ఆరోగ్య శాఖకు చెందిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులతో పాటు మండల ప్రజా పరిషత్ అధికారులు బదిలీపై వెళ్లిన వారిని రిలీవ్ చేశారు. అలాగే బదిలీపై వచ్చిన వారికి మండల ప్రజాపరిషత్ అధికారులు జాయినింగ్ ఆర్డర్‌లు ఇస్తున్నారు. రిలీవ్ తేదీకి ఒక రోజు వెనుక తేదీని జాయినింగ్‌కు ఇస్తున్నారు. ఉదాహరణకు 7న రిలీవ్ అయిన వారికి 8న జాయినింగ్, 9న రిలీవ్ అయిన వారికి 10న జాయినింగ్ ఆర్డర్‌లు ఇస్తున్నారు. ఇలా ఒకట్రెండు రోజలు వెనకా ముందు జాయినింగ్‌లు జరుగుతుండడంతో వెనక జాయినింగ్ రిపోర్టు తీసుకున్న వారంతా ఆందోళన చెందుతున్నారు. ఈసారి బదిలీలు, పదోన్నతుల్లో అన్యాయం చేస్తారేమోనని టెన్షన్ పడుతున్నారు.

- గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న గ్రేడ్-3 ఏఎన్ఎంలకు గ్రేడ్-2 ఏఎన్ఎంలుగా ప్రభుత్వం పదోన్నతులు కల్పించనుంది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలకు ముందు ఇందుకు సంబంధించిన తుది జాబితాను వైద్య ఆరోగ్య శాఖ విడుదలచేసింది. ఈజాబితా ప్రకారంపదోన్నతులు కల్పిస్తారని ఏఎన్ఎంలు ఆశిస్తున్నారు. డేట్ ఆప్ అపాయింట్‌మెంటును ప్రామాణికంగా తీసుకొని బదిలీలు జరగడంతో పదోన్నతులకు ఇదే విధానం అనుసరిస్తారేమోనన్న భయం వీరిని వెంటాడుతోంది.

వేంకటేశ్వరునికి నిరంతర సేవ



ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తున్న భక్తులు

గజపతినగరం, జూలై 12(ఆంధ్రజ్యోతి): వేంకటేశ్వరస్వామికి నిరంతర సేవల్లో భాగంగా భజ గోవిందం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని టీటీడీ సామవేద పారాయణదారులు వేదుల భువనేశ్వరశాస్త్రి తెలిపారు. శనివారం గజపతి నగరంలోని వేంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను ప్రముఖ న్యాయవాది రమేష్ రాజు స్వగృహం నుంచి సీతారామస్వామి ఆలయం వరకు కోలాటాల నడుమ ఊరేగించారు. కార్యక్రమంలో శీరంరెడ్డి చంద్రశేఖర్, రామారావు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

బొబ్బిలి, జూలై 12 (ఆంధ్రజ్యోతి):ఏపీ పవర్ యుటిలిటీస్‌లో పనిచేస్తున్న వివిధ కేడర్ల ఉద్యోగుల దీర్ఘకాల సమస్యలను పరిష్కరించాలని ఏపీ స్టేట్‌పవర్‌ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(ఏపీఎస్‌పీఈ జేఏసీ) నాయకులు కోరారు. ఈమేరకు శనివారం అమరావతిలో రాష్ట్ర ఎనర్జీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీకి జేఏసీ రాష్ట్ర నాయకులు ఎస్.కృష్ణయ్య, ఎంవీ రాఘవరెడ్డి నాయకత్వంలో ఆ సంఘం ప్రతినిధి బలగ సాయికృష్ణ తదితరులు వినతిపత్రం అందజేశారు.పీఆర్‌సీ, అపరిమిత మెడికల్ పాలసీ, గ్రేడ్ -2 జేఎల్‌ఎంల రెగ్యులైజేషన్, నాలుగు డీఏ బకాయిలు, గ్రాడ్యుయేట్ ఇంజనీర్ల సమస్యలు, జీవో-96 అమలుచేయాలని కోరారు.

పట్టాభిరామ్ చిరస్మరణీయుడు

విజయనగరం దాసన్నపేట,జూలై 12 (ఆంధ్రజ్యోతి): మానసిక వైద్యుడు, వ్యక్తిత్వ వికాస నిపుణుడు, రచయిత పట్టాభిరామ్ చిరస్మరణీయుడని ఐఎంఏ పూర్వ అధ్యక్షుడు వీఎస్ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం స్థానిక గురుజాడ పాఠశాలలో పట్టాభిరామ్ జయంతి పురస్కరించుకునిజిల్లా మెజీషియన్ల ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ పట్టాభిరామ్ ప్రత్యక్షంగా, పరోక్షంగా కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపారని చెప్పారు. కార్యక్రమంలో రచయిత గురుప్రసాద్, వైద్యులు గోపాలరావు, ఎన్‌వీఎస్ సూర్యనారాయణ,పి.శేఖర్, ఎస్‌వీ రమణ పాల్గొన్నారు.

డాల్ఫిన్ల సంరక్షణపై అవగాహన

భామిని, జూలై 12 (ఆంధ్రజ్యోతి):స్థానిక ఏకలవ్య పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టు డాల్ఫిన్ల సంరక్షణపై ప్రిన్సిపాల్ జి.గంగాదేవి శనివారం అవగాహన కల్పించారు. పాఠశాల నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డాల్ఫిన్ సంరక్ష ణపై ప్రతిజ్ఞ, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

గుమ్మలక్ష్మీపురం, జూలై 12 (ఆంధ్రజ్యోతి):ప్రజా సమస్యలు పరిష్కారమే ప్రభుత్వం ధ్యేయమని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి తెలిపారు. శనివా రం గుమ్మలక్ష్మీపురం క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్‌ను నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు వచ్చి మంచినీరు, రోడ్డు సౌకర్యం తదితర సమస్యలపై వినతిపత్రాలు అందించారు. సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ కద్రక కళావతి, తెలుగు యువత అధికార ప్రతి నిధి కోలా రంజిత్‌కుమార్, గుమ్మలక్ష్మీపురం, టీడీపీ కురుపాం మండలాధ్యక్షుడు అడ్డాకుల నరేష్, కలిశెట్టి కొండయ్య పాల్గొన్నారు.కాగా జియ్యమ్మవలసలోని సత్యసాయిప్రశాంతి మందిరం నిర్మాణానికి ఎమ్మెల్యే జగదీశ్వరి రూ.50 వేలు మందిర నిర్మాణ కమిటీ సభ్యులకు విరాళం అందించారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

జియ్యమ్మవలస, జూలై 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చినమేరంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సివిక్స్ గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సవరపు రవణ తెలిపారు. శనివారం చినమేరంగిలో విలేఖరులతో మాట్లాడుతూ ఆసక్తిగల వారు సోమవారంలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. వచ్చిన దరఖాస్తులను అదే రోజు సాయంత్రం కళాశాలలోనే స్క్రూట్నీ చేయనున్నట్లు పేర్కొన్నారు. వీటిని జిల్లా ఇంటర్ ఎడ్యుకేషనల్ ఆఫీసుకు పంపించనున్నట్లు తెలిపారు. 15వ తేదీ ఉదయం 11 గంటలకు పార్వ తీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆడిటోరియంలో డీఐఈవో ఆధ్వర్యం లో ఎంపికలు జరుగుతాయని చెప్పారు.

- వీరఘట్టం,జూలై 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ జూనియర కళాశా లలో జంతుశాస్త్రం సబ్జెక్టును బోధించేందుకు అతిథి అధ్యాపకుని (గెస్ట్ ఫ్యాకల్టీ) పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ డీజీఎస్‌వీ త్రినాథ ఒకప్రకటనలో తెలిపారు. సంబంధిత విద్యార్హతలు, కుల ధ్రువీకకరణ పత్రంతో పాటు ఇతర సంబంధిత పత్రాలను దరఖాస్తుతో పొందుపరిచి సోమవారంమధ్యాహ్నం రెండుగంటల్లోగా కళాశాల కార్యాలయంలో అందజే యాలని కోరారు.
- భామిని, జూలై 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశా లలో ఖాళీగా ఉన్న ఫిజిక్స్, సివిక్స్, గెస్ట్ ఫ్యాకల్టీలో అధ్యాపకుల భర్తీకి సోమవారం మధ్యాహ్నం రెండు గంటల్లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సి పాల్ ఎస్.వీఎల్.నారాయణరావు తెలిపారు.

సీతంపేటలో వాహనాల తనిఖీలు

సీతంపేట రూరల్,జూలై 12(ఆంధ్రజ్యోతి): సీతంపేటలోని పీఎంఆర్‌సీ జంక్షన్ వద్ద ట్రైనీ ఎస్ఐల ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వాహన తనిఖీలు చేపట్టారు.వాహన,డ్రైవింగ్ లైసెన్స్ ధ్రువపత్రాలను పరిశీలించారు. ధ్రువపత్రాలు లేని వారి వద్ద నుంచి అపరాధ రుసుం వసూలుచేశారు.